
# గడపగడపకూ గ్యారంటీ కార్డు

- రాష్ట్రంలో, కేంద్రంలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీనే
- సోనియమ్మ ఇచ్చిన ఆరు గ్యారంటీ కార్డులతో రాష్ట్రంలో మార్పు
- కొత్తగూడెం గడ్డ కాంగ్రెస్ అడ్డా
- కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని ప్రజలు ఎదురు చూస్తున్నారు
- బి.బ్లాక్ అధ్యక్షులు రాయల శాంతయ్య
- నియోజకవర్గంలో ఎడవల్లి గెలుపునకు విస్తృత పర్యటన
- దన్‌బాద్‌లో గడప గడపకు కాంగ్రెస్ గ్యారంటీ కార్డు
- సమస్యలు వింటు వారికి మనోధైర్యం కల్పిస్తూ ముందుకు సాగిన కాంగ్రెస్ నాయకులు



**కొత్తగూడెం, అక్టోబర్24(కెరటం ప్రతినిధి)**

గడపగడపకూ గ్యారంటీ కార్డు అందజేస్తూ... రాష్ట్రంలో, కేంద్రంలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీనేని, సోనియమ్మ ఇచ్చిన ఆరు గ్యారంటీ కార్డులతో రాష్ట్రంలో మార్పు రాబోతోందని, కొత్తగూడెం గడ్డ కాంగ్రెస్ అడ్డా అని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని ప్రజలు ఎదురు చూస్తున్నారని బి.బ్లాక్ అధ్యక్షులు రాయల శాంతయ్య అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం చుంచుపల్లీ మండలం దన్బాద్‌లో టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ నాయకత్వం బలపరుస్తూ బి.బ్లాక్ అధ్యక్షులు రాయల శాంతయ్య ఆధ్వర్యంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఓదయ్య, శంకరయ్య సమక్షంలో దన్బాద్, తండాలో నిర్వహించిన గడపగడపకు కాంగ్రెస్ గ్యారంటీ కార్డు ఏర్పాటు కార్యక్రమంలో ప్రతి ఇంటి ఇంటికి వెళుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ కార్డులను ప్రజలకు తెలియజేశారు. వారు చెప్పే సమస్యలు వింటు వారికి మనోధైర్యం కల్పిస్తూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే కష్టాలు తీరుతాయని ఎవరు కూడా బాధ పడవద్దని తెలిపారు. ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ పార్టీ కచ్చితంగా అనుసరిస్తుందని, గృహలక్ష్మి ప్రతి కుటుంబానికి 200వందల యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తుందని, ఇందిరమ్మ ఇళ్లు ఇల్లు లేని వారికి ఇంటి స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు అందిస్తుందన్నారు. చేయూత 4000వేల రూపాయలు నెలసరి ఫించిన్, రూ.10లక్షలు రాజీవ్ ఆరోగ్య భీమా అందిస్తుందని పేర్కొన్నారు. రైతుభరోసా ప్రతి ఏటా రైతులకు, కౌలు రైతులకు 15000 రూపాయలు, వ్యవసాయ కూలీలకు రూ.12000, వరి పంటకు రూ.500 బోనస్, మహాలక్ష్మి మహిళలకు ప్రతి నెల రూ.2500 వారి ఖాతాల్లో జమ అవుతుంది, రూ.500 గ్యాస్ సిలిండర్, ఆర్టీసి బస్సులో ఉచిత ప్రయాణం కల్పిస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వస్తేనే మా జీవితాలు మారతా యని వారి గోడు చెప్పుకున్నారు. రేవంత్ రెడ్డి నాయకత్వం బలప రుస్తూ గ్యారంటీ కార్డు కొత్తగూడెం నియోజకవర్గంలో ప్రతి ఇంటికి చెరవేస్తమని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే వరకు అలుపెరుగని కృషి చేస్తామని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ముఖ్యం రెండే రెండు నెలల్లో సోనియమ్మ నాయకత్వంలో కేంద్రంలో, రాష్టంలో కాంగ్రెస్ పార్టీ అఖండ మెజారిటీతో అధికారంలోకి రావడం తథ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు బొమ్మిడి మల్లికార్జున్, కొత్తగూడెం పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు పల్లపు వెంకటేశ్వర్లు, దన్బాద్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఓదయ్య, శంకర్,సూరి, నారాయణ, శ్యామ్, కుమార్, ఇస్మాయిల్, గౌస్, నరేష్, సల్మాన్, డానియల్, రెహమాన్, డేవిడ్, శ్రీను, పట్టణ మైనార్టీ సెక్రెటరీ ఫైజుద్దిన్, కలిపాక సత్యనారాయణ, లక్ష్మణ్, చుంచుపల్లి మండల యస్సీ సెల్ అధ్యక్షులు శనగ లక్ష్మణ్, యూత్ నాయకులు గుణ, పవన్, మొద్దు శీను, రాజేష్, కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.









## గుండెపోటుతో ఇంగ్లీష్ ఉపాధ్యాయిని శైలజ మృతి

- ఆకస్మిక మృతి పట్ల ఎట్లా సంతాపం



**కొత్తగూడెం, అక్టోబర్24(కెరటం ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం బొమ్మనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇంగ్లిష్ ఉపాధ్యాయురాలుగా పనిచేయుచున్న అదిములపు శైలజ మంగళవారం మధ్యాహ్నం గుండెపోటుతో మరణించారు. వీరు పనిచేసిన ప్రతీ పాఠశాలల్లో వృత్తికి అంకితమై పనిచేసి, విద్యార్థులకు ఇంగ్లిష్ భాష ప్రావీణ్యాన్ని పట్టును పెంచి, ఉత్తమ ఉపాధ్యాయురాలుగా, రిసోర్స్ పర్సన్ గాను జిల్లా విద్యాధికారులలు, తల్లిదండ్రుల మన్ననలు పొందారు. వీరి ఆకస్మిక మృతి పట్ల ఇంగ్లిష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ (ఎల్టా) జిల్లా అధ్యక్ష కార్యదర్శులు షేక్ దస్తగిరి, ప్రభాకర్, వైస్ ప్రెసిడెంట్ షేక్ జహంగీర్ షరీఫ్, కోశాధికారి వారణాసి వేంకటేశ్వర రావు, జయదాస్, జిల్లా రిసోర్స్ పర్సన్స్ షేక్ మీరా హుస్సేన్, సైదులు, తబిత సంధ్యారాణి, జానకి దేవీ సుధారాణిలు వారీ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు.



## అమ్మవారి పూజల్లో పాల్గొన్న కొల్లు పద్మ

**కొత్తగూడెం, అక్టోబర్24(కెరటం ప్రతినిధి)**

రైటర్ బస్తీలో ఉన్న అమ్మవారి ఆలయం వద్ద ప్రత్యేక పూజలో ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఆయనతో పాటు ఎంపీటీసీల సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అద్యక్షురాలు, శ్రీనగర్ సీనియర్ ఎంపీటీసి కొల్లు పద్మ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. చెడుపై విజయం సాధించిన రోజు విజయ దశమి అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్టే కొత్తగూడెం నియోజకవర్గం ప్రజలు అందరూ బాగుండాలి అని మనస్పూర్తిగా కోరారు. గణేష్ టెంపుల్ నుండి అమ్మవారి విగ్రహాన్ని మేళతాళాలతో శ్రీనగర్ అయ్యప్ప ఆలయం వద్దకు తీసుకుని వచ్చి శమీ పూజ చేసి అందరికీ జమ్మి ఆకులను భక్తులకు ఇచ్చి దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ పూజలో ఎస్పీ, డీఎస్పీల సతీమణులు, ఆలయ కమిటీ సభ్యులు శ్రీనగర్ పెద్దలు కోనేరు పూర్ణ, స్థానిక వార్డు కౌన్సిలర్ ధర్మరాజు, లాయర్ లక్కినేని సత్యనారాయణ, కమిటీ సభ్యులు, రైతు సమన్వయ సమితి కన్వీనర్ వట్టికొండ సాంబశివరావు, సీఐ పెద్దన్న కుమార్, ఎస్ఐ సంతోష్, సురేసు, ఐకె సత్యనారాయణ, వల్లాల ప్రసాద్, అన్వర్ పాషా తదితరులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొంది తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.



